క్లుప్తంగా

శివదీక్ష మాలధారణ



కొత్తకోట రూరల్: మండలంలోని అప్పరాల గ్రామ శివారులో వెలిసిన శ్రీ సుందరగిరి పరమేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా అప్పరాల, అజ్జికొల్లు, రామకృష్ణాపురం గ్రామాలకు చెందిన భక్తులు శివమాలధారణ చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు సంపత్‌కుమార్, స్వాములు బాలు, లక్ష్మణ్‌గౌడ్, శివరాములు, నాగరాజు, పరమేష్, పెద్దబాబు ఉన్నారు.

సకాలంలో జీతాలు చెల్లించాలి

వీపనగండ్ల: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీల్లో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పలు గ్రామాల్లోని మేట్లకు సైతం వేతానలు అందడం లేదని పేర్కొన్నారు. అధికారులు స్పందిచడం లేదని, ఉపాధి సిబ్బందిని సమీకరించి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు

వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీరయ్యయాదవ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్, చిన్నారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కల్వ నర్సింహ తెలిపారు. మంత్రి జూపల్లి సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. బొల్లారం గ్రామానికి రూ.20 లక్షలు, గోపల్‌దిన్నెకు రూ.20 లక్షలు, గోవర్ధనగిరి రూ.15 లక్షలు, కల్వరాల రూ.26 లక్షలు, పుల్గర్‌చర్ల రూ.40 లక్షలు, రంగవరం రూ.4 లక్షలు, సంపత్‌రావుపల్లి రూ.15 లక్షలు, సంగినేనిపల్లికి రూ.20 లక్షలు, తూముకుంటకు రూ.20 లక్షలు, వల్లభాపురం రూ.22 లక్షలు, వీపనగండ్లకు రూ.25 లక్షలు, మండలంలో మొత్తం అన్ని గ్రామాలకు కలిపి రూ.2.27 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక



పెబ్బేరు రూరల్: మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సభ్యులను మండల ఇన్‌చార్జి మండ్ల నరసింహ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ఎద్దుల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులుగా గంధం శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా వేణు, గంధం అరుణ్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఈ నెల 7న లక్ష డప్పులు, వేయి గొంతుల కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, యువకులు పాల్గొనడం జరిగింది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వీపనగండ్ల: మండల కేంద్రానికి చెందిన వడ్డె బాలకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా, బాధిత కుటుంబానికి 2016–17 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు రూ.11,350 నగదు అందజేశారు. ప్రభుత్వ పరంగా వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



మదనాపురం: మండలంలోని కొన్నూరులో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు బాధితులకు అందజేశారు. గుడిబండ నాగమణి, తప్పట చంద్రాయుడు, మొగిలమ్మ, వడ్డే రాములుకు కాంగ్రెస్ అధ్యక్షులు అభిమాన్యరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ భాస్కరాచారి అందజేశారు. కార్యక్రమంలో సతీష్ రెడ్డి, వెంకటస్వామి, రైతు సంఘం అధ్యక్షులు జి మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు నవీన్ రెడి, బుగ్గపల్లి గోపాల్, డైరెక్టర్ దుంపగడల నాగరాజు, చినంతు సత్తిరెడ్డి పాల్గొన్నారు.

‘ఎగ్’కొడుతున్నారు!

- మెనూ ప్రకారం అందని మధ్యాహ్న భోజనం
- ధరలు పెంచితేనే...వారానికి మూడు గుడ్లు
- అదనపు భారమవుతుందంటున్న ఏజెన్సీలు



పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాలలో భోజనాలు చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

పాన్‌గల్: కోడిగుడ్డు ధర ఆకాశానంటుతోంది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీ ఏజెన్సీలకు భారంగా మారుతోంది. సోమ, బుధ, శుక్రవారాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఉడికించిన కోడిగుడ్డు అందించాలి. కానీ కొద్ది నెలలుగా గుడ్డు ధర అమాంతం పెరగడంతో చాలా పాఠశాలల్లో వారానికి ఒకటి, రెండుసార్లు మాత్రమే వడ్డిస్తున్నారు. దీని వల్ల విద్యార్థులు పోషకాహారానికి దూరమవుతున్నారు. ఒక్కో గుడ్డుకు రూ.5 ప్రభుత్వం చెల్లిస్తోంది. కానీ ప్రస్తుత మార్కెట్లో గుడ్డు ధర రూ.6.50 ఉంది.

ధరలు పెంచితేనే..

ఐదు నెలలుగా గుడ్డు ధర అమాంతం పెరిగింది. కొన్ని నెలల క్రితం గుడ్డు రూ.5.50 ఉండగా, ప్రస్తుతం రూ.6.50లకు చేరింది. రానున్న రోజుల్లో ఇంకెంత పెరుగుతోందనని వంట ఏజెన్సీ మహిళలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇటీవల గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు డైట్ చార్జీలను 40 శాతం పెంచిన క్రమంలో.. పెరిగిన నిత్యావసరాల కనుగుణంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ధరలు పెంచాలని మహిళలు కోరుతున్నారు.

నెలలో 12 సార్లు..

మధ్యాహ్న భోజనంలో వారంలో మూడుసార్లు, నెలలో 12సార్లు గుడ్డును వడ్డించాల్సి ఉంటుంది. ప్రభుత్వం రూ.5 మాత్రమే ఇస్తుండడంతో ఒక్కో విద్యార్థిపై నెలకు అదనంగా రూ.18 భారం పడుతోంది. ఈ భారం భరించలేక కొన్ని పాఠశాలల్లో గుడ్డుకు బదులుగా రాగి జావా, ఇతర కూరగాయలు వండి వడ్డిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో నష్టపోయినా, గడ్డును అందిస్తున్నారు.

మండలాల వారీగా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పాన్‌గల్	50	3603
చిన్నంబావి	30	1718
వీపనగండ్ల	27	1270



భోజన బిల్లుల ధరలు పెంచాలి



ప్రభుత్వం నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్యార్థులకు అందించే భోజనం బిల్లులు పెంచితే మాకు గిట్టుబాటు అవుతుంది. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.6.50 ఉంది. ప్రభుత్వం ఇచ్చేది మాత్రం కేవలం రూ.5 మాత్రమే. దీంతో రూ. 1.50 నష్టం వస్తోంది. ప్రభుత్వం స్పందించి మాకు ధరలు పెంచి చెల్లిస్తే బాగుటుంది.

– అలివేల, వంట ఏజెన్సీ మహిళ, పాన్‌గల్

ఇబ్బందులు తొలగించాలి



మధ్యాహ్న భోజనం అందిస్తున్న వంటి ఏజెన్సీ మహిళల ఇబ్బందులను ప్రభుత్వం తొలగించాలి. మార్కెట్‌లో ఉన్న ధరలకు అనుగుణంగా వారికి వంట బిల్లులు చెల్లిస్తే గిట్టుబాటు అవుతుంది. మార్కెట్ ధర కన్నా తక్కువగా బిల్లులు చెల్లిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో విద్యార్థులకు పోషకాహారం అందడంలేదు.

– బాల్యానాయక్, తెల్లరాళ్లపల్లితండా

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..



గుడ్డు ధర పెరగడంతో వంట ఏజెన్సీల నిర్వాహకుల ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. ఈ విషయాన్ని శాఖాపరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ఏదేమైనా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విధిగా వారానికి మూడు రోజులు గుడ్డు అందించాల్సిందే. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు. మెనూ ప్రకారం భోజనం అందించని ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసులు, ఎంఈఓ, పాన్‌గల్

విద్యార్థులకు అవగాహన



పాలిటెక్నిక్ విద్యపై విద్యార్థులకు అవగాహన కలిపిస్తున్న లెక్చరర్

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య వల్ల కలిగే ప్రయోజనాలను నాగర్‌కర్నూల్ జిల్లా టూరిజం శాఖ అధికారి నర్సింహ, పాలిటెక్నిక్ లెక్చరర్ దశరథ్ నాయక్ వివరించారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్‌లో కోర్సులో చేరడం వల్ల వారి భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ రాజవర్ధనాచారి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులో శ్రీదత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ధ్యానమందిరంలో ప్రతిష్ఠించిన పాదరస సహిత నవరత్నాలంకృత స్వర్ణ కవచ పంచలోహ శివలింగాన్ని వాసవి సేవ సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం రూ.27వేలు విరాళంగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు.

చెరుకు బిల్లులు సకాలంలో ఇప్పించండి



కేన్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న చెరుకు సంఘం నాయకులు

అమరచింత: చెరుకు పంటను సాగుచేసి ఫ్యాక్టరీకి తరలిస్తున్న రైతులకు సకాలంలో బిల్లులు, విత్తన బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రావుకు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న తెలిపారు. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీకి మంగళవారం కేన్ అసిస్టెంట్ కమిషనర్ వస్తున్నారనే సమాచారంతో రైతులతో కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఫ్యాక్టరీకి చెరుకు తరలించిన 14రోజుల వ్యవధిలో డబ్బులు చెల్లించాలని అలా కుదరని పక్షంలో 16శాతం వడ్డీతో రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాల్సి ఉండగా, వాటిని నేటికీ అమలు చేయలేకపోతున్నారన్నారు. వచ్చే సీజన్‌లో రికవరీతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధర కల్పించాలని, వేరుపురుగు సోకిన రైతులకు యాజమాన్యం నష్ట పరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం నాయకులు వాసారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, చంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



వనపర్తి విద్యావిభాగం: వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ వేడుకలు రెండో రోజు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ బీచుపల్లి యాదవ్ హాజరై విద్యార్థుల ప్రయోగ నమూనాలు పరిశీలించారు, అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే ఇలాంటి సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థులు భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా తయారవుతారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవస్వామి మృతి పార్టీకి తీరని లోటు



దేవస్వామికి నివాళులర్పిస్తున్న జాన్‌వెస్లీ

అమరచింత: పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు దేవస్వామి మృతి సీపీఎంకు లోటని రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. పక్షం రోజుల కిందట వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటుండగా జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన దేవస్వామి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దేవస్వామి యూటీఎఫ్ జిల్లా స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తూ, సీపీఎం కార్యక్రమాల్లో పాల్గొనేవారు. దేవస్వామి మృతి విషయం తెలుసుకున్న జాన్‌వెస్లీ అమరచింతలోని దేవస్వామి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మృతదేహంపై సీపీఎం పతాకం ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహమూద్, జీఎస్ గోపి, వెంకటేష్, అజయ్, ఎస్ రాజు, రమేష్, బుచ్చన్న, శ్యాంసుందర్, పలువురు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరిస్తాం

వనపర్తిటౌన్: వనపర్తిలో బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరిగిందని, ఇందులో భాగంగానే రోడ్ల విస్తరణ, పార్కుల సుందరీకరణ, దుర్గంధం ఉన్న చెరువులను ఆహ్లాదకరంగా మినీ ట్యాంక్‌బండ్‌లు మార్చామని మున్సిపల్ తాజా మాజీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. వనపర్తి మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును మంగళవారం బీఆర్ఎస్ నాయకులు కలిసి మాట్లాడారు. ప్రజా సమస్యలు, పట్టణాభివృద్ధి విషయంలో బేషజాలకు పోకుండా అధికారులకు సహకరిస్తామని, గతంలో జరిగిన అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అనంతరం కమిషనర్‌ను పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కంచె రవి, బండారు కృష్ణ, స్టార్ రహీం, నందిమల్ల రమేష్, ప్రభాకర్, ఇమ్రాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయంగా కేంద్ర బడ్జెట్



ఖిల్లాఘనపురంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: దేశంలోని అన్ని వర్గాలు, కులాలకు, మతాలకు సమన్యాయం చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని బీజేపీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడు అన్నారు. మంగళవారం ఖిల్లాఘనపురం మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడితో పాటుగా జిల్లా పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ విక్రం, జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవి నాయక్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాంచందర్, యువ మోర్చా మండల అధ్యక్షులు గోపి ముదిరాజ్, భూత్ అధ్యక్షులు రాస్కె నవీన్ పాల్గొన్నారు.

- గోపాల్‌పేట, రేవల్లి మండల కేంద్రంలో బాలు నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్‌గౌడ్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు జమ్ములు, మండల ఉపాధ్యక్షుడు రాము పాల్గొన్నారు.
- ఆత్మకూర్ మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో ప్రధాని మోదీ, నిర్మల సీతారామన్ చిత్రపటాలనకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌భూపాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనోహర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అనీల్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.
- అమరచింత మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చిరువ్యాపారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, మేర్వరాజు, క్యామ భాస్కర్ పాల్గొన్నారు.

‘లక్ష డప్పులు – వేల గొంతుకలు’ జయప్రదం చేద్దాం

అమరచింత: ఈనెల 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేద్దామని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు లక్ష డప్పులు వేల గొంతుకల వాల్‌పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



మాట్లాడుతున్న దకలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి: నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలిసిన చర్యలపై కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ ఆదర్శ్ సురభి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్‌సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాలకు గల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపారు. దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్ది రోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దష్టికి వస్తే వెంటనే బాధ్యులపై(తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జీటీపే సూపరింటెండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డీసీపీఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ సందర్శించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఆస్పత్రిలోని అసంక్రమిత వ్యాధుల నివారణ (ఎన్‌సీడీ) విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ బారిన పడి చికిత్స పొంది కోలుకున్న మహిళ సైదమ్మను కలెక్టర్ సన్మానించి, అభినందించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపరింటెండెంట్ రంగారావు, ఎన్‌సీడీ వైద్యులు రామచంద్ర, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

వైభవంగా వెంకన్న రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల గ్రామంలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా మంగళవారం రాత్రి ఆలయ నిర్వాహకులు, అర్చకులు, గ్రామస్తులు, వందలాదిగా తరలివచ్చిన రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్య పూజ లు, హోమం, బలిహరణం నిర్వహించారు. భక్తజన కోటికి ఆరాధ్యుడైన వేంకటేశ్వరుడు గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగాడు. కనుల పండువగా సాగిన ఈ రథోత్సవాన్ని వందలాది మంది భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. రథోత్సవాన్ని తిలకించేందుకు అమడబాకుల గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చా రు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు.

ఘనంగా జములమ్మ దేవత ఉత్సవాలు



అమరచింత జములమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అమరచింత: మండల కేంద్రంలోని శ్రీ జములమ్మ దేవత ఆలయంలో మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. నెల రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదటి మంగళవారం అ మ్మవారికి భక్తులు పొట్టేళ్లు, కోళ్లను బలిచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి కుంకుమ, పసుపు, గాజులతో పాటు నైవేద్యం సమర్పించారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అధ్యక్షుడు మంగళి నరసింహులు తెలిపారు.

ఓటరు జాబితాపై సమీక్ష



ఓటరు జాబితాపై పలు పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

వనపర్తి రూరల్: వనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల నూతన ఓటరు జాబితాపై ఎంపీడీఓ రాఘవ పలు రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో గతంలో 32,702 ఓటర్లు ఉండేవారని, నూతన జాబితాలో 33,414 మంది ఓటర్లుగా నమోదైనట్లు తెలిపారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఎంపీఓ రవీందర్‌బాబు, పరమేశ్వర్‌రెడ్డి, రవికిరణ్, జమిల్, భరత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణకే వైద్య శిబిరాలు



ఆశా కార్యకర్తలతో మాట్లాడుతున్న వైద్యులు

ఖిల్లాఘనపురం: మండలంలో ఆశా కార్యకర్తలు సర్వేలో గుర్తించిన వారందరికి టీబీ వ్యాధి నిర్ధారణ చేసేందుకే ప్రత్యేకంగా క్యాంపు నిర్వహించడం జరుగుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించే టీబీ నిర్ధారణ క్యాంపు విషయమై మంగళవారం ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మండలంలోని అన్ని గ్రామాల్లో ఆశా కార్యకర్తలు సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో టీబీ అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. వారికి క్యాంపులో ఎక్స్‌రే, కళ్ల పరీక్ష నిర్వహించి టీబీ ఉందా లేదా అనేది నిర్ధారించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింహులు, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

30 ఏళ్లు నిండిన వారు పరీక్షలు చేయించుకోవాలి



పాన్‌గల్‌లో పరీక్షలకు రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

పాన్‌గల్: మండలంలోని గ్రామ, గ్రామానా నిర్వహిస్తున్న మధుమేహ(షుగర్) నిర్ధారణ పరీక్షలను 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, సీహెచ్ఓ రామయ్య ప్రజలకు సూచించారు. రెండో రోజు మంగళవారం మండల కేంద్రంలో మధుమేహ పరీక్షలను పరిశీలించారు. పరీక్షలల్లో వ్యాధి నిర్ధారణ అయితే అహారపు అలవాట్లలో మార్పులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని 10 సబ్‌సెంటర్ల పరిధిలో 1232 మందికి పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.